**Sakshi**

# సివిల్స్ వయోపరిమితి ‘32 ఏళ్లకు పెంపు!

**న్యూఢిల్లీ:** సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయోపరిమితిని 32 ఏళ్లకు పెంచాలంటూ యూపీఎస్సీ ఏర్పాటుచేసిన బీఎస్ బాస్వాన్ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ నివేదిక కేంద్ర సిబ్బంది శిక్షణ విభాగం (డీఓపీటీ) ద్వారా కేంద్ర ప్రభుత్వం వద్దకు చేరింది. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. సివిల్స్ పరీక్ష విధానంలో మార్పుల కోసం యూపీఎస్సీ గతేడాది మాజీ ఐఏఎస్ అధికారి బీఎస్ బాస్వాన్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవలే తన నివేదికను అందించింది. వయోపరిమితితోపాటు పలు కీలక సూచనలు ఈ నివేదికలో ఉన్నట్లు తెలిసింది.